

PRGI : TGTEL/26/A0689

శ్రీకర ఉదయం

తెలుగు దినపత్రిక

నిజమే మా నినాదం...

సంపుటి : 01 సంచిక : 278 హైదరాబాద్ ఆదివారం 08 నవంబర్ 2026 ఎడిటర్ : ముశం హరి పేజీలు : 04 వెల : 01/-

పెట్రోల్‌లో ఇథనాల్ మాయాజాలం!

- రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు

- 20 శాతం పరిమితి దాటినట్లు పరీక్షల్లో వెల్లడి

- 31.2 శాతం ఇథనాల్ ఉన్నట్లు నివేదిక

- ఆరోపణలను ఖండించిన చమురు సంస్థలు

హైదరాబాద్, నవంబర్ 07 (శ్రీకర ఉదయం):



పెట్రోల్‌లో ఇథనాల్ కలిపే విషయంలో దేశంలోని ప్రధాన చమురు మార్కెటింగ్ సంస్థలు నిబంధనలను ఉల్లంఘిస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన 20 శాతం పరిమితికి మించి పెట్రోల్‌లో ఇథనాల్ కలుపుతున్నట్లు కర్ణాటక ప్రభుత్వం నిర్వహించిన ప్రయోగశాల పరీక్షల్లో వెల్లడైందని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో స్పందించిన రాహుల్ గాంధీ.. ఇరవై శాతం ఇథనాల్ మిశ్రమం కాస్తా 420గా మారిందంటూ తీవ్ర విమర్శలు చేశారు. ప్రజలు కొనుగోలు చేస్తున్న పెట్రోల్‌లో అధిక మోతాదులో ఇథనాల్ కలపడం ద్వారా వారి వాహనాల నుంచి పెట్రోల్‌ను దొంగిలిస్తున్నట్లేనని వ్యాఖ్యానించారు. చమురు సంస్థలు నిర్వహిస్తున్న నాణ్యతా పరీక్షల్లో పారదర్శకత ఎక్కడుందని ప్రశ్నించారు. కర్ణాటక ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి రిజ్వాన్ అర్షద్ వెల్లడించిన వివరాలు ఈ వివాదానికి ప్రధాన కారణమయ్యాయి. రాష్ట్రంలోని ఏడు జిల్లాల నుంచి సేకరించిన 14 పెట్రోల్ నమూనాలను ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రయోగశాలలో పరీక్షించగా, వాటిలో 11 నమూనాల్లో ఇథనాల్ శాతం 20కి మించినట్లు తేలిందని ఆయన వెల్లడించారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు చెందిన నమూనాలో ఏకంగా 31.2 శాతం, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ నమూనాలో 30.5 శాతం ఇథనాల్ ఉన్నట్లు పరీక్షా నివేదికల్లో నమోదైందని తెలిపారు. భారత్ పెట్రోలియం, నయారా ఎనర్జీ, షెల్ సంస్థలకు చెందిన ఇతర నమూనాల్లోనూ 25.5 నుంచి 26.5 శాతం వరకు ఇథనాల్ ఉన్నట్లు గుర్తించారని వివరించారు. బెంగళూరు, కోలార్, చిక్కబళ్లాపుర, బెంగళూరు గ్రామీణ, రామనగర, మంగళూరు, తుమకూరు జిల్లాల నుంచి ఈ నమూనాలను సేకరించినట్లు పేర్కొన్నారు. పెట్రోల్‌లో నిర్ణీత పరిమితికి మించి ఇథనాల్ కలపడం వల్ల వాహనదారులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని మంత్రి రిజ్వాన్ అర్షద్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇథనాల్ శాతం పెరిగితే వాహనాల ఇంధన సామర్థ్యం తగ్గి మైలేజీ పడిపోవచ్చని, కొన్ని రకాల వాహనాల్లో ఇంజిన్ పనితీరుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. తొలుత సేకరించిన నమూనాలను సంబంధిత చమురు సంస్థల ప్రయోగశాలలకు పంపించినప్పటికీ, ఇథనాల్ శాతానికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించలేదని ఆరోపించారు. దీంతో పరీక్షలపై అనుమానాలు తలెత్తడంతో స్వతంత్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రయోగశాలలో మళ్లీ పరీక్షలు నిర్వహించాల్సి వచ్చిందని వివరించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. అయితే కర్ణాటక ప్రభుత్వం, రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం సహా పలు చమురు మార్కెటింగ్ సంస్థలు తీవ్రంగా ఖండించాయి. కర్ణాటక ప్రభుత్వం సేకరించిన నమూనాల విధానం, వాటిని పరీక్షించిన తీరు నిర్దేశిత నిబంధనలకు అనుగుణంగా లేవని అభ్యంతరం వ్యక్తం చేశాయి. దేశవ్యాప్తంగా 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మొత్తం 893 నమూనాలతో సంయుక్త నాణ్యతా పర్యవేక్షణ పరీక్షలు నిర్వహించామని సంస్థలు వెల్లడించాయి. వీటిలో కర్ణాటకకు చెందిన 56 నమూనాలు కూడా ఉన్నాయని తెలిపాయి. తమ పరీక్షల్లో ఇథనాల్ శాతం 19 నుంచి 21 మధ్య నమోదైందని, కర్ణాటక నమూనాల్లో సగటు శాతం 19.3 మాత్రమేనని స్పష్టం చేశాయి. కర్ణాటక ప్రభుత్వ పరీక్షల ఫలితాలు, చమురు సంస్థలు వెల్లడించిన గణాంకాల మధ్య తీవ్ర వ్యత్యాసం ఉండటంతో అసలు వాస్తవాలపై సందిగ్ధత నెలకొంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇథనాల్ మిశ్రమ ఇంధన కార్యక్రమం ఇప్పుడు మరోసారి దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. పెట్రోల్‌పై చమురు దిగుమతుల భారాన్ని తగ్గించడం, పర్యావరణ కాలుష్యాన్ని నియంత్రించడం, చెరకు తదితర పంటల నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్‌కు ప్రోత్సాహం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి. అయితే ఇథనాల్ మిశ్రమం వల్ల వాహనాల మైలేజీ, ఇంజిన్ సామర్థ్యం, నిర్వహణ వ్యయాలపై ఎలాంటి ప్రభావం పడుతుందనే అంశాలపై వాహనదారుల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘన జరిగిందని ప్రతిపక్షాలు ఆరోపిస్తుండగా, మరోవైపు అన్ని పరీక్షల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నామని చమురు సంస్థలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో స్వతంత్రంగా, పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందని వినియోగదారులు అభిప్రాయపడుతున్నారు.

పదోన్నతుల్లో ఎస్సీ వర్గీకరణ అమలు

లి సీఎం రేవంత్ రెడ్డికి మాదిగ ఉద్యోగుల కృతజ్ఞతలు?

హైదరాబాద్, నవంబర్ 07 (శ్రీకర ఉదయం):



ప్రభుత్వ ఉద్యోగుల పదోన్నతుల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగ ఉద్యోగుల సమన్వయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ నేతృత్వంలో కమిటీ ప్రతినిధులు జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. పదోన్నతుల్లోనూ ఎస్సీ వర్గీకరణ అమలుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ తమ హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టాన్ని ఉద్యోగుల పదోన్నతుల్లో అమలు చేసేలా ప్రభుత్వం ప్రత్యేక మెమో జారీ చేయడంపై కమిటీ సభ్యులు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. వర్గీకరణ అమలుతో ఉద్యోగుల పదోన్నతుల ప్రక్రియలో ఆయా వర్గాలకు న్యాయమైన అవకాశాలు లభిస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే నియామకాల్లో అమలవుతున్న వర్గీకరణను పదోన్నతులకూ వర్తింపజేయడం ప్రాధాన్యమైన నిర్ణయమని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల ఎస్సీ ఉద్యోగుల్లో అర్హత, సీనియారిటీకి అనుగుణంగా పదోన్నతి అవకాశాలు మెరుగుపడతాయని కమిటీ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. వర్గీకరణ అమలుకు సంబంధించి ఉద్యోగుల్లో నెలకొన్న ఎదురుచూపులకు ప్రభుత్వం స్పందించిందని తెలిపారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాల కల్పన దిశగా ఈ చర్య ఉపయోగపడుతుందని పేర్కొంటూ ముఖ్యమంత్రికి అభినందనలు తెలియజేశారు. ఈ భేటీలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి. కాశీం, చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లేశం, మేడి రమేష్, శ్యాంసుందర్, రాధ తదితరులు పాల్గొన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ నేతృత్వంలో ముఖ్యమంత్రిని కలిసిన ప్రతినిధులు ప్రభుత్వ నిర్ణయం పట్ల తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఉద్యోగుల పదోన్నతుల్లో వర్గీకరణ అమలుకు తీసుకున్న చర్యను స్వాగతించారు. ప్రభుత్వం జారీ చేసిన మెమోతో పదోన్నతుల ప్రక్రియలో ఎస్సీ వర్గీకరణ అమలుకు మార్గం సుగమమైందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ నిర్ణయం అమలులో పారదర్శకత పాటిస్తూ అర్హులైన ఉద్యోగులకు న్యాయం చేయాలని ఆకాంక్షించారు. వర్గీకరణకు సంబంధించిన ప్రభుత్వ చర్యలు ఉద్యోగుల అభ్యున్నతికి, సామాజిక సమానత్వానికి తోడ్పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

తెలంగాణ ప్రజలకు కేసీఆర్ దీపావళి శుభాకాంక్షలు

హైదరాబాద్, నవంబర్ 07 (శ్రీకర ఉదయం):



దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. దీపాల పండుగ ప్రతి ఇంటా ఆనందం, సంతోషం నింపాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రజలంతా పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. దీపావళి పండుగ మనకు అందించే సందేశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలని, సమాజంలో సానుకూల ఆలోచనలు పెంపొందాలని ఆకాంక్షించారు. అజ్ఞానపు చీకట్లను తొలగించుకుని జ్ఞానకాంతులను ఆహ్వానించాలనే గొప్ప సందేశాన్ని దీపావళి పండుగ అందిస్తుందని కేసీఆర్ తెలిపారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమలోని అజ్ఞానాన్ని తొలగించుకుని జ్ఞానం, వివేకం, మంచితనం వైపు అడుగులు వేయాలని పండుగ సందేశం సూచిస్తోందని వివరించారు. దీపావళి వేడుకలు వ్యక్తిగత జీవితాల్లోనే కాకుండా సమాజంలోనూ ఆశావహ వాతావరణాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. దీపావళి ప్రత్యేక సంప్రదాయాల్లో భాగంగా బాణాసంచా కాల్చే సమయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేసీఆర్ సూచించారు. ముఖ్యంగా పిల్లలు బాణాసంచా కాల్చేటప్పుడు పెద్దలు అప్రమత్తంగా ఉండాలని, కుటుంబ సభ్యులందరూ భద్రతా చర్యలు పాటిస్తూ పండుగ సంబరాలు నిర్వహించుకోవాలని కోరారు. ఆనందోత్సాహాల మధ్య ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పండుగ వేళ ప్రతి ఇంటా సంతోషం వెల్లివిరియాలని, అందరూ సురక్షితంగా వేడుకల్లో పాల్గొనాలని సందేశమిచ్చారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని కేసీఆర్ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు తొలగిపోయి, ప్రతి కుటుంబానికి సర్వ సంపదలు చేకూరాలని ప్రార్థించారు. రైతులు, కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారులు సహా అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. ప్రజల జీవితాల్లో ఆర్థిక స్థిరత్వం, సామాజిక సౌభాగ్యం పెంపొందాలని, రాష్ట్రవ్యాప్తంగా శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం తిరిగి ప్రగతి పథంలో పయనించాలని, అభివృద్ధి రంగాల్లో మరింత ముందుకు సాగాలని కేసీఆర్ ప్రార్థించారు. లక్ష్మీదేవి అమ్మవారి కరుణాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, రాష్ట్రానికి సర్వతోముఖాభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరికీ కొత్త ఆశలు, ఉత్సాహం, శుభారంభాలను అందించాలని పేర్కొన్నారు. ప్రజలందరూ ఆనందంగా, సురక్షితంగా పండుగను జరుపుకోవాలని కేసీఆర్ తన శుభాకాంక్షల సందేశంలో కోరారు.

శ్రీకర ఉదయం
PRGI : TGTEL/26/A0689
తెలుగు దినపత్రిక
నిజమే మా నినాదం...

గోదావరి--కృష్ణా అనుసంధానమే నల్గొండకు శాశ్వత పరిష్కారం: కల్వకుంట్ల కవిత

డిండి, నవంబర్ 07 (శ్రీకర ఉదయం):



నల్గొండ జిల్లాలో సాగునీటి సమస్యలకు గోదావరి, కృష్ణా నదుల అనుసంధానమే శాశ్వత పరిష్కారమని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అభిప్రాయపడ్డారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా దేవరకొండ నియోజకవర్గంలోని డిండి రిజర్వాయర్‌ను శనివారం సందర్శించిన ఆమె, డిండి ఎత్తిపోతల పథకానికి ప్రత్యామ్నాయ నీటి వనరులపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఏదుల నుంచి డిండికి నీళ్లు తీసుకురావడం అంత సులువైన పని కాదని, అందుకు అవసరమైన స్పష్టమైన నీటి వనరు, క్షేత్రస్థాయి పరిశీలన, సాంకేతిక సాధ్యాసాధ్యాలపై సమగ్ర అధ్యయనం ఉండాలని పేర్కొన్నారు. సరైన ప్రణాళిక లేకుండా రెండు జిల్లాల మధ్య నీటి వివాదాన్ని సృష్టించడం వల్ల ప్రయోజనం ఉండదని అన్నారు.ఎశ్రీశైలం నుంచి పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకు రెండు టీఎంసీల నీటిని తీసుకునే పరిస్థితి లేదని, అలాంటప్పుడు ఏదుల నుంచి డిండికి నీటిని తరలిస్తామనడం ఎలా సాధ్యమవుతుందని కవిత ప్రశ్నించారు. ఎల్లూరు పంపుహౌస్ రూపకల్పనలో మార్పులు చేయడం వల్ల నీటి తరలింపుపై ప్రతికూల ప్రభావం పడిందని ఆరోపించారు. శ్రీశైలం నుంచి నీటిని తీసుకునే స్థాయిని 800 అడుగుల నుంచి 820 అడుగులకు పెంచారని, నీటి చేరిక కాలువ పొడవును 140 మీటర్ల నుంచి 50 మీటర్లకు తగ్గించారని వివరించారు. ఎల్లూరు పంపుహౌస్ నిర్మాణ సమయంలో చేపట్టిన పేలుళ్ల కారణంగా కల్వకుర్తి పంపుహౌస్‌లో ఒక మోటారు దెబ్బతిన్నదని, ఇప్పటికీ దాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించలేదని పేర్కొన్నారు. మరో నీటి వనరు కోసం తవ్వకాలు చేపడితే కల్వకుర్తి, పాలమూరు పంపుహౌస్‌లకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏదుల నుంచి డిండికి నీళ్లు తెచ్చే ప్రతిపాదనపై తొమ్మిదిసార్లు సర్వే చేసినప్పటికీ గతంలో స్పష్టమైన నీటి వనరును గుర్తించలేకపోయారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా సుమారు 80 శాతం పూర్తయిన బస్వాపూర్ రిజర్వాయర్‌ను పూర్తి చేసి, మల్లన్నసాగర్ నుంచి గోదావరి జలాలను తీసుకువచ్చి డిండి ఎత్తిపోతల పథకానికి అందించవచ్చని కవిత ప్రతిపాదించారు. బస్వాపూర్ నుంచి ఉల్పర వరకు సుమారు 110 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉందని, అవసరమైన పనులను వేగంగా చేపడితే నీటి తరలింపునకు మార్గం ఏర్పడుతుందని వివరించారు. బస్వాపూర్ పూర్తయితే శివన్నగూడెం రిజర్వాయర్‌కు గురుత్వాకర్షణ ద్వారా నీటిని తరలించే అవకాశముందని, మరో ప్రత్యామ్నాయంగా కొండపోచంపల్లి నుంచి షామీర్‌పేట మీదుగా శివన్నగూడెంకు గోదావరి జలాలను తీసుకెళ్లవచ్చని సూచించారు. కేవలం కృష్ణా జలాలపై ఆధారపడకుండా గోదావరి నీటిని కూడా వినియోగించుకోవాలని, నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యను తగ్గించాలంటే ఈ ప్రాంతమంతా నదీ జలాలతో సస్యశ్యామలం కావాలని పేర్కొన్నారు. జిల్లాలో అవసరమైన చోట్ల రిజర్వాయర్లు నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి విషయంలో తప్పిదాలు జరిగాయని, అందులో తాను కూడా భాగస్వామిగా ఉన్నందుకు క్షమాపణ చెబుతున్నానని కవిత వ్యాఖ్యానించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పూర్తికావాల్సిన ప్రాజెక్టులను పక్కనపెట్టి కొత్త ప్రతిపాదనలతో కాలయాపన చేస్తోందని విమర్శించారు. ఏదుల నుంచి నీటిని తీసుకురావాలంటే అవసరమైన భూసేకరణ, సర్వేలు, ఇతర పనులు ఎప్పుడు పూర్తవుతాయని ప్రశ్నించారు. బస్వాపూర్, శివన్నగూడెం, కిష్టరాయపల్లి వంటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని, నాగార్జునసాగర్ పరిధిలోని పెండింగ్ పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. గోదావరి--కావేరి అనుసంధానాన్ని తుపాకులగూడెం వద్ద చేపట్టాలని, గోదావరి జలాలను వృథాగా సముద్రంలో కలవకుండా వినియోగించుకునే ప్రణాళిక రూపొందించాలని కోరారు. ముఖ్యమంత్రి ఒకప్పుడు రేసుగుర్రంలా పనిచేస్తారని భావించామని, ఇప్పుడు కీలుగుర్రంలా మారారని విమర్శించారు. రాష్ట్రంలో సాగునీటి సమస్యలతో పాటు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపైనా కవిత స్పందించారు. రైతులకు నీరు, యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ, పంటలు వేయవద్దని సూచించిన ముఖ్యమంత్రి రైతులకు ఎలాంటి పరిహారం అందిస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. నల్గొండ జిల్లాలో రహదారుల పరిస్థితి, బియ్యం ధరల పెరుగుదల, సాగునీటి ప్రాజెక్టుల జాప్యంపై కూడా ప్రభుత్వాన్ని విమర్శించారు. బీఆర్ఎస్ సహా ఇతర ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలో విఫలమయ్యాయని, తాము మాత్రం సమస్యలపై పోరాటం చేయడంతో పాటు పరిష్కార మార్గాలను కూడా సూచిస్తున్నామని అన్నారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే ముందుగా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ప్రకటించారు. ప్రజా సమస్యలపై తమ పోరాటానికి మద్దతుగా రానున్న పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.

భార్యను హత్య చేసి గోదావరిలో పడేసిన భర్త

కొత్తగూడెం, నవంబర్ 07 (శ్రీకర ఉదయం):



భార్యను హత్య చేసి మృతదేహాన్ని గోదావరి నదిలో పడవేసిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వెలుగుచూసింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న బోడా నరేందర్ త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో పోలీసుల ఎదుట లొంగిపోయాడు. భార్యను హత్య చేసిన అనంతరం మృతదేహాన్ని గోదావరి నదిలో పడవేసినట్లు విచారణలో వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి లొంగుబాటుతో ఈ ఘటనకు సంబంధించిన వివరాలు వెలుగులోకి వచ్చాయి. పోలీసులు నరేందర్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ సందర్భంగా అతడు వెల్లడించిన వివరాల ఆధారంగా గోదావరి నదిలో మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నదిలో నిర్దిష్ట ప్రాంతంలో గాలింపు నిర్వహించి భార్య మృతదేహాన్ని వెలికితీశారు. మృతదేహాన్ని బయటకు తీసిన అనంతరం తదుపరి విచారణకు అవసరమైన చర్యలను పోలీసులు చేపట్టారు.ఎభార్యను హత్య చేసినట్లు నిందితుడు విచారణలో వెల్లడించిన వివరాల ఆధారంగా పోలీసులు కేసు దర్యాప్తును కొనసాగించారు. హత్యకు దారితీసిన కారణాలు, ఘటన ఎప్పుడు జరిగింది, మృతదేహాన్ని నదిలో ఏ ప్రాంతంలో పడవేశారనే అంశాలపై వివరాలు సేకరించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి నేపథ్యాన్ని తెలుసుకునేందుకు పోలీసులు విచారణ జరుపుతున్నారు. మృతదేహాన్ని వెలికితీసిన అనంతరం చట్టపరమైన ప్రక్రియను పోలీసులు పూర్తి చేశారు. హత్య కేసులో నిందితుడిగా ఉన్న బోడా నరేందర్‌ను న్యాయస్థానంలో హాజరుపరిచారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు అతడిని రిమాండ్‌కు తరలించారు. కేసులో లభించిన ఆధారాలు, నిందితుడు వెల్లడించిన వివరాలను దర్యాప్తులో భాగంగా పరిశీలిస్తున్నారు. ఈ ఘటనపై కొత్తగూడెం జిల్లా పోలీసు యంత్రాంగం దర్యాప్తును కొనసాగిస్తోంది. భార్యను హత్య చేయడానికి గల కారణాలు, ఘటనకు సంబంధించిన ఇతర వివరాలను పోలీసులు మరింతగా ఆరా తీస్తున్నారు. నదిలో మృతదేహాన్ని పడవేసినట్లు నిందితుడు తెలిపిన ప్రాంతంలో గాలింపు నిర్వహించి వెలికితీయడం కేసులో కీలక పరిణామంగా నిలిచింది. దర్యాప్తు పూర్తయిన తర్వాత మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

నామినేటెడ్ పదవుల భర్తీపై కసరత్తు

ఐ పార్టీ పరిస్థితులపై అధిష్ఠానానికి నివేదిక ఇచ్చా: మహేశ్ గౌడ్

హైదరాబాద్, నవంబర్ 07 (శ్రీకర ఉదయం):



తెలంగాణలో నామినేటెడ్ పదవుల భర్తీపై కసరత్తు కొనసాగుతోందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. చైర్మన్ పదవులతోపాటు వివిధ సంస్థల్లో ఖాళీగా ఉన్న డైరెక్టర్ పదవులను కూడా భర్తీ చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. పార్టీ సంస్థాగత వ్యవహారాలు, రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై ఇప్పటికే అధిష్ఠానానికి నివేదిక అందించినట్లు పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు పదవుల కేటాయింపు విషయంలో త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశముందని ఆయన వ్యాఖ్యలను బట్టి తెలుస్తోంది. గవర్నర్ కోటాలో భర్తీ చేయాల్సిన ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై ఇంకా చర్చ జరగలేదని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ అంశంపై పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. నామినేటెడ్ పదవుల భర్తీ, ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక వేర్వేరు అంశాలని ఆయన వ్యాఖ్యల ద్వారా స్పష్టమవుతోంది. పార్టీ నాయకులకు పదవులు కేటాయించే విషయంలో అధిష్ఠానం మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కాంగ్రెస్ అధిష్ఠానం గతంలో మాదిరిగా కాకుండా నాయకుల పనితీరును నిరంతరం పరిశీలిస్తోందని మహేశ్ గౌడ్ తెలిపారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీలో నాయకుల కార్యకలాపాలు, పార్టీ కార్యక్రమాల నిర్వహణను పర్యవేక్షించేందుకు ప్రత్యేక వ్యవస్థ పనిచేస్తోందన్నారు. మూడు రోజుల పాటు పార్టీ కార్యక్రమాలకు సంబంధించిన నివేదిక ఢిల్లీకి చేరకపోయినా వెంటనే సందేశం వస్తోందని వివరించారు. నాయకుల పనితీరు, పార్టీ కార్యక్రమాల్లో వారి భాగస్వామ్యాన్ని అధిష్ఠానం ఎంత నిశితంగా గమనిస్తోందో ఈ విధానం తెలియజేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో విజయం సాధించేందుకు కాంగ్రెస్ నాయకత్వం సమన్వయంతో పనిచేస్తోందని ఆయన తెలిపారు. మంత్రులతో కలిసి ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు ఎన్నికల విజయానికి అవసరమైన వ్యూహాలను అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని సూచించారు. ఈ ఎన్నికలను పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నట్లు ఆయన వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి. నామినేటెడ్ పదవుల భర్తీపై జరుగుతున్న కసరత్తు, ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలు, పార్టీ నాయకుల పనితీరుపై అధిష్ఠానం పర్యవేక్షణ వంటి అంశాలు తెలంగాణ కాంగ్రెస్‌లో ప్రస్తుతం ప్రాధాన్యం సంతరించుకున్నాయి. పదవుల కోసం ఎదురుచూస్తున్న నాయకుల్లో తాజా వ్యాఖ్యలు ఆసక్తిని పెంచాయి. అయితే చైర్మన్‌లు, డైరెక్టర్ల నియామకాలకు సంబంధించిన తుది జాబితా, గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. అధిష్ఠానం నిర్ణయాల తర్వాత ఈ అంశాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

వరి ధాన్యానికి కనీస మద్దతు ధర కల్పించాలి: మల్లు నాగార్జున రెడ్డి

సూర్యాపేట కలెక్టరేట్ నవంబర్ 07 (శ్రీకర ఉదయం):



జిల్లాలో రైస్ మిల్లర్లు సిండికేట్‌గా ఏర్పడి రైతుల వద్ద నుంచి వరి ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) కంటే తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి ఆరోపించారు. మిల్లర్ల అక్రమ కొనుగోళ్లపై సమగ్ర విచారణ జరిపి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రైతు సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ హరి సింగ్‌కు కలెక్టరేట్‌లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మల్లు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో ప్రస్తుత వరి ధాన్యం కొనుగోళ్ల సందర్భంగా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎంతో కష్టపడి పండించిన ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకొస్తే పలువురు రైస్ మిల్లర్లు పరస్పరం కుమ్మక్కై సిండికేట్‌గా ఏర్పడి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు. దీనివల్ల పెట్టుబడులు పెట్టి పంట పండించిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు అనుగుణంగా ప్రతి రైతు నుంచి ధాన్యం కొనుగోలు చేసేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ధాన్యం తూకం, తేమ శాతం పేరుతో రైతులకు అన్యాయం జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎలాంటి అక్రమ తరుగు, కోతలు లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరిగేలా ప్రత్యేక అధికారులను నియమించాలని కోరారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ రైతులను దోపిడీ చేసే మిల్లులపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు వీరబోయిన రవి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ జె. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు: గుంటకండ్ల జగదీష్ రెడ్డి

సూర్యాపేట నవంబర్ 07)శ్రీకర ఉదయం):



చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి అని.. దీపాల కాంతులవలె తెలంగాణలోని ప్రతి ఇంటా వెలుగులతో నిండాలిని ఆకాంక్షిస్తూ దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరికీ మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. చీకటిని పారద్రోలే వెలుగుల పండుగగా దీపావళి పండుగను జరుపుకుంటామని. నరకాసుర వదతో దీపావళి పండుగ జరిగినట్లు. మన తెలంగాణ లోనూ చీకట్లు తొలగి మళ్లీ అభివృద్ధితో వెల్లివిరియాలన్నారు. అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించి బంగారు తెలంగాణ సాధనలో నూతనోత్తేజంతో ముందడుగు వేయాలన్నారు. అలాగే బాణసంచా పేల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పూజలకు ప్రత్యేకమైన కార్తీక మాసంలో చేసే పూజలు ఫలించాలని ఆయన ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ దీపాలు శుభాకాంక్షలు తెలిపారు.

సెంట్ ఫ్రాన్స్ అక్షర హై స్కూల్ ముందస్తు దీపావళి వేడుకలులి

నవంబర్ 07)శ్రీకర ఉదయం):



కాజిపేట్ మండల్ మడికొండ భవాని నగర్ సెంట్ ఫ్రాన్స్ అక్షర హై స్కూల్‌లో ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దీపావళి పండుగ ప్రాముఖ్యత, దాని వెనుక ఉన్న ఉద్దేశం, మన సంప్రదాయాలు మరియు ఆచారాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్. మాట్లాడుతూ, దీపావళి వెలుగుల పండుగ అని, చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటామని తెలిపారు. దీపాలు వెలిగించడం ద్వారా మన ఇళ్లలోనే కాకుండా మన ఆలోచనల్లోనూ మంచి వెలుగును నింపుకోవాలని విద్యార్థులకు సూచించారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ బంధాలను గుర్తుచేస్తాయని, వాటి ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని చెప్పారు. చదువుతో పాటు మన పండుగలు, వాటి విశిష్టత, ఆచారాల గురించి కూడా విద్యార్థులు తెలుసుకోవడం అవసరమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. పెద్దలు పాటించే మంచి సంప్రదాయాలను గౌరవిస్తూ, వాటి వెనుక ఉన్న సందేశాన్ని అర్థం చేసుకోవాలని విద్యార్థులకు వివరించారు. దీపావళిని ఆనందంగా, బాధ్యతాయుతంగా జరుపుకోవాలని, పర్యావరణం మరియు ఇతరుల భద్రతను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. అవిద్యార్థులు పండుగ విశేషాలను ఆసక్తిగా తెలుసుకొని, వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ , ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

గంజాయి రవాణా, విక్రయం చేస్తే కఠిన చర్యలు తప్పవు: సీఐ వెంకటయ్య

గంజాయి స్వాధీనం -- నలుగురు నిందితుల అరెస్ట్ రిమాండ్ కు తరలింపు.

సూర్యాపేట క్రైమ్ నవంబర్ 07 (శ్రీకర ఉదయం):



గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య తెలిపారు. సీఐ కేసు వివరాలను వెల్లడించారు. సూర్యాపేట టూ టౌన్ పోలీసులు 1,500 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని, నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. మరో ఇద్దరు ప్రధాన నిందితులు పరారీలో ఉన్నారు. నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై రామచంద్ర గౌడ్ తన సిబ్బందితో కలిసి శుక్రవారం సాయంత్రం పట్టణంలోని చివ్వెంల రహదారిపై అమ్మ గార్డెన్ సమీపంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సమయంలో పోలీసులను గుర్తించిన ఇద్దరు ప్రధాన నిందితులు పరారయ్యారు. గంజాయి తీసుకునేందుకు అక్కడికి వచ్చిన మరో నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకుని, వారి వద్ద ఉన్న 1,500 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల విచారణలో ప్రధాన నిందితులైన బొంత అవినాష్, సోమపంగు నాని వర్ధన్ ఒడిశా సరిహద్దు ప్రాంతం నుంచి గంజాయిని తీసుకొచ్చేందుకు వెళ్లినట్లు, అరెస్టయిన నలుగురు వారికి డబ్బులు సమకూర్చినట్లు వెల్లడైంది. గంజాయిలో కొంత వినియోగించుకుని, మిగిలినది విక్రయించి డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో వారు ఈ వ్యవహారంలో పాల్గొన్నట్లు గుర్తించారు. అరెస్టయిన నిందితులు: 1. రూపాని సందీప్ జె.జె. నగర్, సూర్యాపేట. 2. బొడ్డు భరత్ అన్నదురై నగర్, సూర్యాపేట. 3. పులుసు సాయి విశాల్ గౌడ్ వినాయక నగర్, సూర్యాపేట. 4. శీలం శ్రీకాంత్ లింగయ్య వెంకటేశ్వర కాలనీ, సూర్యాపేట.పరారీలో ఉన్న ప్రధాన నిందితులు: 1. బొంత అవినాష్. 2. సోమపంగు నాని వర్ధన్.పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ కేసులో నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి గంజాయి వినియోగం యువత ఆరోగ్యాన్ని, భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తుందని సీఐ హెచ్చరించారు. గంజాయి రవాణా, విక్రయం, కొనుగోలు, వినియోగం చట్టరీత్యా నేరమని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి అక్రమ రవాణా లేదా విక్రయాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన ఎస్సై రామచంద్ర గౌడ్,, హెడ్ కానిస్టేబుళ్లు శ్రీరాములు, జి వీరయ్య, అజ్గర్ అలీ, రామనర్సయ్య, కానిస్టేబుల్ కొండా రమేష్, . నవీన్ లను అభినందించారు.

కరపత్రాలను ఆవిష్కరణ చేసిన ఉపాధ్యాయ బృందం


నవంబర్ 07 (శ్రీకర ఉదయం):



జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో నాలుగు దశలుగా నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్ చెకుముకి సైన్స్ సంబరాల గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాభివృద్ధికి ఆటంకంగా ఉన్న మూడు నమ్మకాలను తొలగించడంలో జన విజ్ఞాన వేదిక నిబద్ధతతో పనిచేస్తుందని గత 38 సంవత్సరాలుగా విద్యార్థులకు, సమాజానికి సేవనందిస్తుందని తెలియజేశారు. నేటి విద్యార్థులు ప్రతి విషయాన్ని ప్రశ్నిస్తూ, పరిశీలిస్తూ, పరిశోధిస్తూ, ఆధారాలతో ఆలోచించి పరిశీలన జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, సామాజిక చైతన్యాన్ని పెంపొందింప చేసుకోని భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు. మండల కన్వీనర్ బైరి తిరుపతి మాట్లాడుతూ సైన్స్ ను పుస్తకాలకే పరిమితం చేయకుండా ప్రయోగాలు పరిశీలనలు సృజనాత్మకత కార్యకలాపాల ద్వారా నేర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అనేక ఆవిష్కరణలను కనుగొని కొత్త కొత్త ఆవిష్కరణలు చేయాలని కోరారు. విద్యార్థులు మూఢనమ్మకాలను వదిలి పరిశీలనా పరిశోధన ప్రయోగాత్మక అనుభవంతో ప్రతిదీ శాస్త్రీయ దృక్పథాన్ని, శాస్త్రీయ ఆ వైఖరిని పెంపొందింప చేసుకోవాలని కోరారు. పాఠశాల స్థాయిలో నవంబర్ 12 వ తారీఖున చెకుముకి టాలెంట్ టెస్ట్ ఉంటుందని 8 9 10 చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొని పరీక్షలు విజయవంతం చేయాలని కోరారు.అందుకు ప్రిన్సిపల్ హెడ్మాస్టర్లు సహకరించాలని కోరారు. పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నవంబర్ 12 వ తారీఖున ఉంటుందని,మండల స్థాయి నవంబర్ 21వ తారీఖున పరీక్ష ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం నవీన్ కుమార్, పాక రమేష్ బాబు మండల కన్వీనర్ బైరి తిరుపతి, మనోహర్ ,శ్రీధర్, అశోక్ , ప్రతిభ,రవికుమార్,తదితరులుపాల్గొన్నారు. మండల కేంద్రంలో చెకుముకి సైన్స్ సంబరాల కరపత్రాలను ఆవిష్కరణ చేసిన ఉపాధ్యాయ బృందం విద్యార్థులలో చిన్ననాటి నుండి ప్రశ్నించే తత్వం ,హేతుబద్ధ ఆలోచన ,శాస్త్రీయ దృక్పథాన్ని, పెంపొందించాలని జెడ్ పి ఎస్ ఎస్ ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్ అన్నారు .

పల్లవి మోడల్ స్కూల్‌లో ముందస్తు దీపావళి వేడుకలు

నవంబర్ 07 (శ్రీకర ఉదయం):



పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలోని పల్లవి మోడల్ స్కూల్‌లో ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దీపావళి పండుగ ప్రాముఖ్యత, దాని వెనుక ఉన్న ఉద్దేశం, మన సంప్రదాయాలు మరియు ఆచారాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రాచకొండ అశోక్ చారి మాట్లాడుతూ, దీపావళి వెలుగుల పండుగ అని, చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటామని తెలిపారు. దీపాలు వెలిగించడం ద్వారా మన ఇళ్లలోనే కాకుండా మన ఆలోచనల్లోనూ మంచి వెలుగును నింపుకోవాలని విద్యార్థులకు సూచించారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ బంధాలను గుర్తుచేస్తాయని, వాటి ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని చెప్పారు.

శ్రీకర ఉదయం
PRGI : TGTEL/26/A0689
తెలుగు దినపత్రిక
నిజమే మా నినాదం...


సినిమా సిత్రం

‘అలియాస్ రుక్మిణి’లో యంగ్ లుక్‌లో నితిన్..



కృష్ణగా సరికొత్త అవతారం! నేచురల్ స్టార్ నాని నిర్మాణంలో తెరకెక్కుతున్న మరో ఆసక్తికరమైన చిత్రం ‘అలియాస్ రుక్మిణి’. ‘కోర్ట్’ సినిమాతో నిర్మాణ రంగంలో మంచి విజయాన్ని అందుకున్న నాని, తన యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఈ రొమాంటిక్ డ్రామాను నిర్మిస్తున్నారు. ‘దండోరా’ సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న మురళీకాంత్ దేవసోత్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ‘అలియాస్ రుక్మిణి’లో యంగ్ లుక్‌లో నితిన్.. కృష్ణగా సరికొత్త అవతారం! నేచురల్ స్టార్ నాని నిర్మాణంలో తెరకెక్కుతున్న మరో ఆసక్తికరమైన చిత్రం ‘అలియాస్ రుక్మిణి’. ‘కోర్ట్’ సినిమాతో నిర్మాణ రంగంలో మంచి విజయాన్ని అందుకున్న నాని, తన యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఈ రొమాంటిక్ డ్రామాను నిర్మిస్తున్నారు. ‘దండోరా’ సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న మురళీకాంత్ దేవసోత్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. నితిన్ హీరోగా నటిస్తుండగా, ఆఫియా సయ్యద్ కథానాయికగా కనిపించనున్నారు. దీప్తి గంట ఈ చిత్ర నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. తాజాగా చిత్ర బృందం విడుదల చేసిన ప్రమోషనల్ వీడియో ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఇందులో నితిన్ కృష్ణ అనే పాత్రలో సరికొత్త అవతారంలో కనిపించారు. రుక్మిణి తన జీవితంలోకి రాకముందు కృష్ణ ఎలా ఉండేవాడు? అతడి యవ్వనం, అల్లరి, అమాయకత్వం ఎలా ఉండేవి? అనే అంశాలను ఈ వీడియో ద్వారా పరిచయం చేశారు. ముఖ్యంగా నితిన్ లుక్ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఈ ప్రమోషనల్ వీడియోలో దర్శకుడు మురళీకాంత్ దేవసోత్.. రుక్మిణి పాత్రలో నటిస్తున్న ఆఫియా సయ్యద్‌తో యువకుడైన కృష్ణ గురించి మాట్లాడతారు. ఆ తర్వాత నితిన్ ఎంట్రీ ఇస్తారు. ఈ సినిమాలో ఆయన దాదాపు పదేళ్లు చిన్నవాడిగా కనిపించేలా తన రూపాన్ని మార్చుకున్నారు. చక్కగా సెట్ చేసిన జుట్టు, పలుచటి మీసం, ఆవాలు రంగు టీషర్ట్‌తో చాలా యంగ్‌గా కనిపించారు. ఓ డెస్క్ దగ్గర పెన్ను పట్టుకుని ఆలోచనల్లో మునిగిపోయిన యువకుడిగా ఆయన కనిపించిన తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నితిన్ కొత్త లుక్ చూసి ఆఫియా సయ్యద్ సైతం ఆశ్చర్యపోయినట్లు వీడియోలో చూపించారు. కృష్ణ పాత్రలో నితిన్ చూపించిన అమాయకత్వం, యవ్వనపు ఉత్సాహం ఈ ప్రచార వీడియోకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నితిన్, ఆఫియా సయ్యద్ జోడీ కూడా సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని చిత్ర బృందం భావిస్తోంది. వీరిద్దరి మధ్య సాగే ప్రేమకథ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించనుంది. ఇప్పటికే ఈ సినిమా సంగీత ప్రచారాన్ని కూడా ప్రారంభించారు.

‘రామాయణ’పై టాలీవుడ్ ప్రముఖుల ప్రశంసలు..



బాలీవుడ్ స్టార్స్ మాత్రం ఎందుకు మౌనం, ఇండస్ట్రీలో కొత్త చర్చ! భారతీయ సినీ చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మక చిత్రాల్లో ఒకటిగా నిలుస్తుందని భావిస్తున్న ‘రామాయణం’పై ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. నితీష్ తివారీ దర్శకత్వంలో రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవి, యష్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోందని ప్రచారం జరుగుతోంది. ‘రామాయణ’పై టాలీవుడ్ ప్రముఖుల ప్రశంసలు.. బాలీవుడ్ స్టార్స్ మాత్రం ఎందుకు మౌనం, ఇండస్ట్రీలో కొత్త చర్చ! భారతీయ సినీ చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మక చిత్రాల్లో ఒకటిగా నిలుస్తుందని భావిస్తున్న ‘రామాయణం’పై ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. నితీష్ తివారీ దర్శకత్వంలో రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవి, యష్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోందని ప్రచారం జరుగుతోంది. మరోవైపు, ఈ సినిమాను చూసిన పలువురు టాలీవుడ్ ప్రముఖులు తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ చిత్ర బృందాన్ని అభినందించారు. అయితే బాలీవుడ్‌కు చెందిన పలువురు అగ్ర తారలు మాత్రం ఇప్పటివరకు ఈ సినిమాపై బహిరంగంగా స్పందించకపోవడం చర్చనీయాంశంగా మారింది.

క్రీడా విభాగం :

భారత బౌలర్ల దెబ్బకు కుప్పకూలిన న్యూజిలాండ్..



134 పరుగులకే ఆలౌట్! న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో వన్డేలో భారత బౌలర్లు అద్భుత ప్రదర్శన చేశారు. ఆరంభం నుంచే ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేస్తూ వికెట్ల వేట కొనసాగించారు. దీంతో న్యూజిలాండ్ 41 ఓవర్లలో 134 పరుగులకే ఆలౌటైంది. భారత బౌలర్ల దెబ్బకు కుప్పకూలిన న్యూజిలాండ్.. 134 పరుగులకే ఆలౌట్! న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో వన్డేలో భారత బౌలర్లు అద్భుత ప్రదర్శన చేశారు. ఆరంభం నుంచే ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేస్తూ వికెట్ల వేట కొనసాగించారు. దీంతో న్యూజిలాండ్ 41 ఓవర్లలో 134 పరుగులకే ఆలౌటైంది. భారత బౌలర్లలో గుర్నూర్ బ్రార్ నాలుగు వికెట్లతో సత్తాచాటగా.. ఆకిబ్ నబీ, అక్షర్ పటేల్, అన్షుల్ కాంబోజ్ రెండేసి వికెట్లు పడగొట్టారు. టాస్ గెలిచిన భారత్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. అర్ష్‌దీప్ సింగ్ తొలి ఓవర్‌ను మెయిడిన్‌గా వేయడంతో న్యూజిలాండ్‌పై ఒత్తిడి మొదలైంది. రెండో ఓవర్‌లో ఆకిబ్ నబీ టిమ్ సీఫర్ట్ (0)ను ఔట్ చేసి భారత్‌కు తొలి వికెట్ అందించాడు. ఆ తర్వాత విల్ యంగ్ (6)ను కూడా ఆకిబ్ నబీ పెవిలియన్‌కు పంపించాడు. అన్షుల్ కాంబోజ్ హెన్రీ నికోల్స్ (11)ను బౌల్డ్ చేయడంతో న్యూజిలాండ్ 19 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన డారిల్ మిచెల్ జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. టామ్ లాథమ్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశాడు. అయితే లాథమ్ (7)ను గుర్నూర్ బ్రార్ ఔట్ చేయగా.. ఆ తర్వాత గ్లెన్ ఫిలిప్స్ (0)ను కూడా అదే ఓవర్‌లో పెవిలియన్‌కు పంపించాడు. దీంతో న్యూజిలాండ్ 53 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత డారిల్ మిచెల్ ఒంటరి పోరాటం చేశాడు. మిచెల్ శాంట్నర్‌తో కలిసి ఆరో వికెట్‌కు కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. ఈ క్రమంలో మిచెల్ 104 బంతుల్లో 55 పరుగులు చేసి అర్ధశతకం సాధించాడు. శాంట్నర్ 38 బంతుల్లో 31 పరుగులు చేశాడు. అయితే అక్షర్ పటేల్ మిచెల్‌ను ఔట్ చేసి ఈ భాగస్వామ్యానికి తెరదించాడు. అనంతరం గుర్నూర్ బ్రార్ శాంట్నర్‌ను పెవిలియన్‌కు పంపించాడు. ఆ తర్వాత కూడా భారత బౌలర్లు ఏమాత్రం తగ్గలేదు. కైల్ జేమీసన్ (7)ను అక్షర్ పటేల్ బౌల్డ్ చేశాడు. నాథన్ స్మిత్ (3)ను గుర్నూర్ బ్రార్ ఔట్ చేయగా.. చివర్లో బ్లెయిర్ టిక్నర్ (2)ను అన్షుల్ కాంబోజ్ బౌల్డ్ చేశాడు. దీంతో న్యూజిలాండ్ 41 ఓవర్లలో 134 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్లలో గుర్నూర్ బ్రార్ 10 ఓవర్లలో 30 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీశాడు. ఆకిబ్ నబీ, అక్షర్ పటేల్, అన్షుల్ కాంబోజ్ రెండేసి వికెట్లు సాధించారు. ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే కట్టడి చేసిన భారత్.. రెండో వన్డేలో విజయానికి 135 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగనుంది. 4 రన్స్‌తో తేడాతో ఇండియా విజయం.. కివీస్‌తో వన్డే సిరీస్‌లో 2-0 ఆధిక్యం చ్గీజ×చీణ: కివీస్‌తో జరిగిన రెండో వన్డేలో డక్‌వర్త్ లూయిస్ విధానం ప్రకారం భారత జట్టు 4 రన్స్ తేడాతో విజయం సాధించింది. దీంతో 5 వన్డేల సిరీస్‌లో ఇండియా జట్టు 2-0 ఆధిక్యాన్ని పొందింది. నాలుగు వికెట్లు తీసిన బ్రార్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. 4 రన్స్‌తో తేడాతో ఇండియా విజయం.. కివీస్‌తో వన్డే సిరీస్‌లో 2-0 ఆధిక్యం వెల్లింగ్టన్: న్యూజిలాండ్‌తో జరిగిన రెండో వన్డేలో ఇండియా 4 రన్స్ తేడాతో గెలుపొందింది. డక్‌వర్త్ లూయిస్ విధానంలో మ్యాచ్‌ను గెలిచింది. ఆట నిలిచే సమయానికి ఇండియా ఏడు వికెట్ల నష్టానికి 113 రన్స్ చేసింది. వాస్తవానికి వర్షం వల్ల మ్యాచ్‌ను కుదిరించారు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో వర్షం ఆటను అడ్డుకునే సమయానికి ఇండియా నిర్దేశిత లక్ష్యం కన్నా మూడు రన్స్ అధికంగానే ఉన్నది. దీంతో డక్‌వర్త్ లూయిస్ ప్రకారం టీమిండియా జట్టు విజయాన్ని సొంతం చేసుకున్నది. ఈ విక్టరీతో 5 వన్డేల సిరీస్‌లో భారత్ 2-0 ఆధిక్యాన్ని సాధించింది. వాతావరణం బౌలర్లకు అనుకూలంగా ఉన్నా.. దురదృష్టవశాత్తు న్యూజిలాండ్ విజయాన్ని అందుకోలేకపోయింది. కివీస్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టిన గుర్నూర్ బ్రార్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ జట్టు 41 ఓవర్లలో 134 రన్స్‌కే ఆలౌటైంది. కివీస్ బ్యాటర్లలో డారెల్ మిచెల్ 55 రన్స్, సాంట్నర్ 31 రన్స్ చేశారు.అక్షర్, కాంబోజ్, నబీలు రెండేసి వికెట్లు తీసుకున్నారు. లక్ష్యం స్వల్పమే అయినా.. భారత్ కూడా వెల్లింగ్టన్ పిచ్‌పై తడబడింది. భారత బ్యాటర్లలో రోహిత్ శర్మ 23, శ్రేయాస్ అయ్యర్ 30 రన్స్ చేశారు. ఇక కేఎల్ రాహుల్ 26 రన్స్‌తో నాటౌట్‌గా నిలిచాడు. కివీస్ బౌలర్లలో జేమీసన్, డఫీలు చెరి మూడేసి వికెట్లు తీసుకున్నారు.



EDITOR, PRINTED, PUBLISHED AND OWNED BY :MUSHAM HARIPRASAD, 1`4`249/101/1/2/1, BALAJI NAGAR, NEAR MADEENA MASJID, SURYAPET, TELANGANA ` 508213 .PRINTED AT : BSH ASSOCIATES,
H.NO: 37/1/418, RAMANAGAR 3RD LINE, OPP RIMS HOSPITAL,ONGOLE, PRAKASAM, ANDHRA PRADESH ` 523001. EDITOR : MUSHAM HARIPRASAD, TGTEL/26/A0689 Email : mushamhari17@ gmail.com, Cell : 9885133078